31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం జనవరి 12 2026 పేజీలు 8

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా

-2లో

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజాప్రభుత్వం

**-రూ.50 కోట్లతో 7 వేల మందికి ఉపకరణాల పంపిణీ**

**-బాల భరోసా ప్రణామం తో మానవీయ సంక్షేమం**

**-వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా 37 'ప్రణామం' డే కేర్ సెంటర్లు**

**-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జానవరి 12 :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రత్వంలో వృద్ధులు, చిన్నారుల సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన కర్తవ్యంగా తీసుకుని, మాటలకే పరిమితంకాకుండా కార్య రూపంలో అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వ సంకల్పానికి నేటి దివ్యాం గులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగులు ట్రాన్స్ జెండర్ల శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సారధ్యంలో దివ్యాంగులకు వివిధపరికరాలు,ఉపకరణాలు ల్యాప్ టాప్ లు పంపిణీచేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మన్‌కుమార్ మాట్లాడుతూ, దివ్యాంగుల సాధి కారతే లక్ష్యంగా ఒకే ఆర్థిక సంవ త్సరంలో రూ.50 కోట్ల భారీ నిధులను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఈనిధులతోరాష్ట్ర లో 7 వేల మంది అర్హులైనదివ్యాంగులకు రూ.43.22 కోట్ల విలువైన ఉపకర ణాలను పంపిణీ చేశామ న్నారు.ప్రతి దివ్యాంగుడి వ్యక్తిగత అవసరాలను గుర్తించి, గౌరవం,ఆత్మవిశ్వాసం పెంచేలా పరికరాల ఎంపిక జరిపినట్లు తెలిపారు.ట్రైసైకిళ్లు,వీల్‌చెయిర్లు, మోటరైజ్డ్ వాహనాల ద్వారా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ సాధికారత అందిస్తూ విద్య,ఉపాధిలో సమాన అవకాశాలకు బాటలు వేస్తుందని, వినికిడి యంత్రాల పంపిణీతో సామాజిక జీవనంలో వారికి సమాన స్థానంకల్పిస్తున్నామన్నారు.వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తం గా 37 'ప్రణామం' డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కేంద్రాల్లో వృద్ధులకు భోజనం, వినోదం, మానసిక ఉల్లాస కార్యక్ర మాలతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు భద్రతతో కూడిన సంరక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఒంటరి తనం కాకుండా ఆత్మీయతతో కూడిన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు.చిన్నారుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని 'బాలభరోసా' పథకం కీలక మైలురాయిగా నిలుస్తోందన్నారు.ఐదేళ్లలోపు పిల్లల వైకల్యాలనుముందస్తుగా గుర్తించి, అంగన్వాడీల ద్వారా గ్రామస్థాయిలో ప్రాథమిక స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు,చికిత్సలు, శస్త్రచికిత్సలు, థెరపీ, పునరావాస సేవలకు ప్రభుత్వం సంపూర్ణ భరోసా ఇస్తోందన్నారు. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయనడానికి ఇదే ప్రత్యక్ష సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో వేగవంత మైన నిర్ణయాలతో దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారుల జీవితాల్లో నమ్మకం నింపే పాలనకొనసాగుతుం దన్నారు.వైకల్యరహిత, సమాన అవకాశాలతో కూడిన తెలంగాణ నిర్మాణమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు.ఈకార్యక్రమం లో ఉపముఖ్య మంత్రిభట్టివిక్రమార్క వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఎంపీ బలరామ నాయక్ అనిల్ కుమార్ యాదవ్ ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచ్ ఘోష్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరి చందన దివ్యాంగుల శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** యువత స్వామి వివేకానంద బోధనలు ఆదర్శంగా తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలోని స్వామి వివేకానంద విగ్రహానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చీఫ్ మినిస్టర్ కప్ అవగాహనలో భాగంగా టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు. యువత చెడు అలవాట్లకు మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా తన భవిష్యత్తును మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ఆసక్తి పెంచుటకు గత రెండు సంవత్సరాలుగా చీఫ్ మినిస్టర్ కప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత లక్ష్యసాధనలో

-2లో

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 12 :** పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో గడిచిన సంవత్సరంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు మరియు ఇతర విభాగాల పనితీరుపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సమగ్రంగా సమీక్షించారు. వివిధ రకాల నేరాలలో చోటు చేసుకున్న హెచ్చుతగ్గులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత 2024 సంవత్సరంతో పోల్చితే 2025 సంవత్సరంలో నేరాల తగ్గుదల కనబరిచారని దీనికి కృషి చేసిన అధికారులను అభినందించారు. గత సంవత్సరంతో పోలిస్తే గ్రేవ్ కేసులను చాలా వరకు నియంత్రించగలిగా మన్నారు. పెరిగిన నేరాలపై కారణాలను విశ్లేషించి, పెండింగ్ కేసులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గడిచిన సంవత్సరం పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తులో సాధించిన పురోగతిని సమీక్షించుకుంటూ, రానున్న రోజుల్లో మరింత దృఢ సంకల్పంతో పని

-2లో

## స్వామి వివేకానంద బోధనలు ఆదర్శంగా తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...** పట్టుదలతో ముందుకు సాగాలని, సమాజ సేవను తమ జీవిత లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దే శకమని, విద్య, క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. చీఫ్ మినిస్టర్ కప్ 2025 ఈనెల 17 నుండి ఫిబ్రవరి 23 వరకు గ్రామ పంచాయతీల నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ అధికారి రవి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ క్రీడలకు సంబంధించిన కోచులు, క్రీడాకారులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**మొదటి పేజీ తరువాయి...**పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 36 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటరులిస్టులు వచ్చేసాయ్



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 12 :** హుజురాబాద్ మున్సిపాలిటీ కొత్త ఓటర్ లిస్టులను అధికారులు సోమవారం విడుదల చేసారు. ఇటీవల ముసాయిదా ఓటర్ల లిస్టులను విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించారు. కాగా.. సవరణల అనంతరం ఎన్నికల ఓటరు లిస్టును అధికారులు విడుదల చేయడం గమనార్హం. కొత్త ఓటర్ల లిస్టు ప్రకారం 14357 మంది పురుషులు, 15170 మంది మహిళలు, ఇతరులు 4 కలిపి 29531 మంది ఓటర్లున్నారు. మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులుండగా అత్యధికంగా 23 వ వార్డులో 1184 మంది ఓటర్లుండగా అత్యల్పంగా 12వ వార్డులో 813 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు.ఓటరు లిస్టు రావడంతో ఇక ఏ క్షణమైనా ఎన్నికల నగారా మోగనుంది.

## గోపగానికి త్యాగరాజ భవన్‌లో రాష్ట్ర అవార్డ్



**చురకలు ప్రతినిధి హైదరాబాద్ జనవరి 12 :** కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్ సోమవారం హైదరాబాద్‌లో ప్రతిభ పురస్కారం అవార్డుఅందుకున్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద స్ఫూర్తి పురస్కాల సందర్భంగా హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో మాజీ మంత్రి వేణుగోపాల చారి, వకులభరణం కృష్ణమోహన్, మెజిస్ట్రేట్ టీ. నర్సిరెడ్డి, చంద్రమోహన్ చేతుల మీదుగా వివేకానంద స్ఫూర్తి పురస్కారం అందుకున్న మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజు అనునిత్యం ప్రజల్లో ఉండి వారి శ్రేయసుకు పాటు పడుతూ వారి అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న గోపగాని సారయ్య గౌడ్ వివేకానందస్ఫూర్తి పురస్కారం రావడం సంతోషకరమని, ఇకముందు మరెన్నో పురస్కారాలు రావాలని,పేద ప్రజల అభ్యున్నతికి కోసం పరితపించే సారయ్యగౌడ్ లాంటి వ్యక్తి మహనీయుడైన వివేకానంద స్ఫూర్తి పురస్కారం లభించడం సంతోషకరమని, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకి కాక, పెద్దపల్లి నియోజకవర్గానికి వన్నెతెచ్చాడని, వక్తలు వారి ప్రసంగాల్లో సంతోషం వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర నుండి వివిధ రంగాల్లో పనిచేసిన,విశిష్ట సేవలందించిన వారిలో ఒకరైన గోపగాని సారయ్య గౌడ్‌ను ఎంపిక చేసిన స్వామి వివేకానంద జయంతి కమిటీ సత్కరించడం పట్ల పెద్దపల్లి జిల్లా నుంచి పలువురు సెలబ్రిటీలుహర్షం వ్యక్తంచేస్తున్నారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...** చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు స్పష్టమైన ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. డీఎస్పీలు, సీఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ తనిఖీ చేసి, నమోదైన కేసుల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్ఐలకు దర్యాప్తుపై అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.మహిళలు,బాలికలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల విషయం లో ఎలాంటి నిర్లక్ష్యం తగదని, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో మహిళల భద్రతకు సంబంధించి నమోదయ్యే కేసులను అత్యంత ప్రాధాన్యతతో విచారించాలని, బాధితులకు వెంటనే న్యాయం అందేలా దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశిం చారు. సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ భాగంగా ప్రతి పట్టణం, కాలనీ, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూతగాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీ షీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, జిల్లా- రాష్ట్ర సరిహద్దుల నుండి గంజాయి సరఫరా చేసే మూలాలు, కీలక వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీఖాన్, రవీందర్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, వేణు, సైదులు, సీఐలు సుధాకర్, కరుణాకర్, రామ్ నరసింహారెడ్డి, సురేష్, రవి. ఎస్ఐలు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రెస్ మీడియా" &భారత్ సమాచార్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**-జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12 :** ప్రజల శ్రేయస్సును లక్ష్యంగా చేసుకుని నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల పట్టణంలో ప్రెస్ మీడియా డైలీ ఇంగ్లీష్ పత్రిక ఠ భారత్ సమాచార్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రెస్ మీడియా, భారత్ సమాచార్ జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎండి. ఇక్రముద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలను చైతన్యవంతం చేస్తూ నిజాయితీగల వార్తా కథనాలతో జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం-ప్రజల మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యలపై ప్రెస్ మీడియా డైలీ ఇంగ్లీష్ అందిస్తున్న వార్తా కథనాలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస రావు, గడ్డాల హరికృష్ణ, సంపూర్ణ చారి, వేణుగోపాల్, ప్రెస్ క్లబ్ జగిత్యాల టౌన్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, టీవీ సూర్యం, అలిశెట్టి మదన్ మోహన్, జహీరుద్దీన్, తన్వీర్ అష్రఫ్, హైదర్ అలీతో పాటు ప్రెస్ మీడియా ఠ భారత్ సమాచార్ స్టాఫ్ రిపోర్టర్ ఎండి. ఇక్రముద్దీన్ ,తన్వీర్ అష్రఫ్,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం 40 డివిజన్లలో పోటీ చేయబోతుంది

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**
**-30వ డివిజన్ నుంచి 250మందితో ఎంఐఎంలో చేరిన గాలి ప్రశాంత్ బాబు**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జనవరి 12 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ 40డివిజన్లలో కమిటీలు ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, 45 డివిజన్లలో పోటీ చేసి 36డివిజన్లలో విజయఢంకా మోగించి మేయర్, డిప్యూటీ మేయర్లను కైవసం చేసుకుంటుందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం నగరంలోని 30వ డివిజన్ నుంచి అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మాజీ వైఎస్సార్ సీపీ నాయకుడు గాలి ప్రశాంత్ బాబు, గాలి రాజు, గాలి వెంకటేష్ ల ఆధ్వర్యంలో సుమారు 200 మంది, గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి గులాం అహ్మద్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గులాం అహ్మద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రజల ఆకాంక్షకు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా మద్దతు ఉన్నవారికి ఎంఐఎం పార్టీ నుంచి టికెట్లు కేటాయిస్తామన్నారు. ప్రజా సమస్యలను తీర్చే వారికి, సమాజ చేసిన వారికి ఎంఐఎం లో గుర్తింపు ఉంటుందన్నారు ఒకే ఒక్కసారి ఎంఐఎం పార్టీకి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను ఏ విధంగా తీసుకురావాలో ఎంఐఎం పార్టీ నాయకత్వానికి తెలుసన్నారు. అత్యధికంగా కార్పొరేటర్లను గెలిపించి కార్పొరేషన్ను ఎంఐఎం పార్టీకి అప్పగిస్తే కుల మతాల కతీతంగా, వర్గ విభేదాలకు తావు లేకుండా, అవినీతి, రహితంగా ఆదర్శవంతమైన పాలనను అందిస్తూ, కరీంనగర్ నగరాన్ని దేశంలోనే రోల్ మాడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ పురుడు పోసుకొని 50ఏళ్లు గడిచాయని, గడచిన 6సంవత్సరాల క్రితం నగరంలో ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాం ను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తున్నామ న్నారు. ఇతర రాజకీయ పార్టీలకు ఇన్ని రోజులు అవకాశం ఇచ్చారు.ఒక్కసారి ఎంఐఎం పార్టీని ఆదరించి,అక్కున చేర్చుకోవాలని, రాబోయే 5ఏండ్లలో ఇతర పార్టీల కంటే మెరుగ్గా ఎంఐఎం పార్టీ ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తుందో చూడాలన్నారు.కరీంనగర్ ప్రజల మీద తమకు భరోసా ఉందని, ఎంఐఎం పార్టీకి ఈసారి ప్రజలు ఎక్కువ సంఖ్యలో కార్పొరేటర్లను గెలిపించి ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కోవిడ్-19, లాక్ డౌన్ లో ప్రజలు ప్రాణభయంతో బయటకి రానటువంటి పరిస్థితుల్లో.. ఎంఐఎం పార్టీ నాయకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుల, మతాలకతీతంగా ప్రజలకు విస్తృతంగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉచిత మందులు, హాస్పిటల్ సేవ,అంతిమ సంస్కారాలు, ఉచిత రేషన్, పేదలకు ఆర్థిక సాయం,ఉచిత కూరగాయల పంపిణీ,ఉచితంగా ఆక్సిజన్ కాన్సా టేటర్లను అందుబాటు లోకి తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయని, పనులను కరీంనగర్లో ఎంఐఎం పార్టీ చేసి చూపించిందన్నారు. రంజాన్ మాసంలో పోలీసు నిబంధనలు పకడ్బందీగా అమలు జరిగిన నేపథ్యంలో, కరీంనగర్లో పోలీసులతో మాట్లాడి అన్ని వర్గాల వారికి రవాణా సౌకర్యాలు కల్పించామన్నారు. తరావిహ్ నమాజ్ చదివేందుకు, ఏతేకాఫ్ పాటించేందుకు బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సాయంతో, అప్పటి రాష్ట్ర డిజిపితో మాట్లాడి కరీంనగర్ పట్టణంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తరా వీహ్ నమాజ్ ఆచరించేందుకు,ఏతే కాఫ్ పాటించేందుకు వీలు కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి,ఇబ్రహీం, ఆతిన,ఖమరొద్దీన్, ఖాజా,అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలి బాబా,అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, సాజిద్,మజారోద్దీన్, అబ్దుల్లా అసిమ్, తాజుద్దీన్, అసదుల్లా బేగ్ పాల్గొన్నారు.

# సమాజ సేవలో నేటి యువత ముందుండాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 12 :** కులం మతం దేవుడు అనే మూడు అంశాలను మించి మనిషే అత్యంత విలువైనవాడు అనే స్వామి వివేకానంద సూక్తిని నేటి యువత ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్క రించుకుని జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ స్మారక గ్రంథలయం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ యువ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వంటి వేదికల ద్వారా మంచి అలవాట్లు అలవరుచుకొని భవిష్యత్తులో సేవాభావంతో ముందుకు సాగాలని తెలిపారు మత సామరస్యం జాతీయ ఐక్యత మానవ సేవ వంటి ఆదర్శాలు ప్రతి ఒక్కరి జీవితంలో నిలిచి పోవాలని స్వామి వివేకానంద ఆశయాలను నేటి తరం ఆచరణలో పెట్టి విలువలను కాపాడాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చిన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు ప్రజా సంఘాల రాష్ట్ర నేత డాక్టర్ పేట భాస్కర్ వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాసకొండ పెద్ద దేవయ్య సీపీఐ సీనియర్ నాయకులు కార్మిక సంఘ నేత ఎండి. మౌలానా అఖిల భారత యువజన విద్యార్థి సంఘం జిల్లా నేతలు అంతే వంశీకృష్ణ ఎండి. సమీర్ అడ్వకేట్లు గంగాధర్ శాంతాబాయి రవి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో గ్రంథాలయం ప్రారంభం

**చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 12 :** ఎండపల్లి మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రంథలయాన్ని ఏర్పాటు చేశారు. యువతలో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం, విజ్ఞాన వంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలనే లక్ష్యంతో ఈ గ్రంథలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు, వారికి సరైన మార్గదర్శనం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రంథలయంలో పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, సామాన్య విజ్ఞానం, చరిత్ర, సాహిత్య గ్రంథలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం సునీత రెడ్డి, ఎంపీడీఓ కృపాకర్, అరై అన్వేష్, కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్



నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ గూడ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివేకానంద యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధల బిందువును విశ్వకవితగా మార్చిన కవి అలిశెట్టి ప్రభాకర్

**--బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** బాధల బిందువును విశ్వకవితగా మార్చిన కవి అలిశెట్టి ప్రభాకర్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి అన్నారు. అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి,వర్ధంతి సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణంలోని స్థానిక అంగడి బజార్ వద్ద గల ఆయన విగ్రహానికి డా.భోగ శ్రావణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి



మాట్లాడుతూ మహాకవి అలిశెట్టి ప్రభాకర్ పుట్టినరోజు వేడుక మాత్రమే కాదు. ఇది వర్ధంతి నివాళి మాత్రమే కూడా కాదు. ఇది ఒక కవిత్వంను ఆయుధంగా మారిన రోజుకు గుర్తు అని అన్నారు. ఈ తేదీ ఒక వ్యక్తిని కాదు.. ఒక కవితా దృక్పథన్ని మళ్లీ మన ముందుకు తీసుకొస్తుందని ఆ దృక్పథనికి పేరు..అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు.బాధ అనేది తప్పించు కోవాల్సినది కాదు... రాయాల్సినది అనే తొలి పాఠం అతడి జీవితాన్ని మలిచిందని, అందుకే అతని కవితల్లో, ప్రేమ తక్కువ... ప్రజలు ఎక్కువ అని కొనియాడారు. కళాకారులు కళను అమ్ముకోకండి కళను నమ్ముకోవాలని అది మిమ్మల్ని నడిపిస్తుందని గొప్పగా చెప్పిన వ్యక్తి అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, ముద్దం రాము, మరిపెల్లి సాగర్, మేడిపల్లి పుష్ప రెడ్డి, గాదాసు రాజేందర్, భోగ రాజు కుమార్, దూరిశెట్టి మముత, సింగం పద్మ, చేన్నాడి మధురియు, మామిడాల కవిత, కడార్ల లావణ్య, పిండేరు భాను ప్రియ, నక్క జీవన్, కొక్కుల ధర్మేందర్, కుక్కల శ్రీకాంత్, పద్మశాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సంఘ భవన నిర్మాణం పనులను

# అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 12 :** జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలోని మాల కుల సంఘం భవనం నిర్మాణం పనులను అడ్డుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘం సభ్యులు సోమవారం గ్రామ సర్పంచ్



దావ తిరుపతికి వినతిపత్రం అంద జేశారు.సంఘం సభ్యులు మాట్లాడుతూ సంఘం అభి వృద్ధి కొరకు సంఘం స్వంత భూమి విక్రయించి,నూతన భవన నిర్మాణం చేపట్టగా మాల కులా నికే చెందిన ఓ వ్యక్తి ఉదేశ్య పూర్వకం గా నిర్మాణ పనులను అడ్డుకుంటున్నా డని, అదేవిధంగా సంఘాన్ని నీరుగార్చే విధంగా ప్రవర్తిస్తు న్నాడని తెలిపారు. సదరు వ్యక్తిపై చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తిపన్నపేట మాలకులసంఘ అధ్యక్షులు, ఉపాధ్య క్షులు,ప్రధాన కార్యదర్శులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను కలిసిన జనసేన నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 12 :** జనసేన పార్టీ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ శ్రీనివాస్, పలువురు జనసేన నాయకులు సోమవారం మాజీ కౌన్సిలర్, భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి, జనసేన నాయకులు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆక్కినపల్లి కాశీనాథం, రాజేశ్వరరావు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 12 :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వయనాడు పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కోరుట్లలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు అనంతరం కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షుడు నయీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గోదారంగనాథుల కల్యాణంలో జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 12 :** కోరుట్ల పట్టణంలోని అతి పురాతన వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదా రంగనాథుల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గోదా రంగనాథుల కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు అలాగే ఆలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లోని నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల తుది ఓటర్ల జాబితా విడుదల



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** తెలంగాణ ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన జగిత్యాల మున్సిపల్ తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో 50 వార్డుల్లో 94,800 ఓటర్లు ఉన్నారని, 48 వార్డులకు కొత్తగా మున్సిపల్లో 2 వార్డులను అదనంగా చేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని హుండీ ఆదాయం 62 లక్షలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 12 :** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో 89 రోజుల హుండీని సోమవారం లెక్కించగా రూ.62 లక్షల 87 వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీలో 45 గ్రాముల మిశ్రమ బంగారం, నాలుగు కిలోల 280 గ్రాముల మిశ్రమ వెండి, 42 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ధర్మకర్తలు బొల్లారం పోచయ్య, గుడ్ల రవీందర్, స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయికిరణ్, సంబేట తిరుపతి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో డే కేర్ సెంటర్ ప్రారంభం




**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 12 :** జిల్లాలో ఒంటరిగా ఉన్న సీనియర్ సిటీజేన్స్ (వృద్ధుల) కోసం బైపాస్ రోడ్డులో వయో వృద్ధుల సంక్షేమ శాఖ తరపున డే కేర్ సెంటర్ ను సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి బి.నరేశ్ మాట్లాడుతూ వృద్ధులు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ డే కేర్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు . తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలోని జెరియాట్రిక్ విభాగంతో డే కేర్ కేంద్రానికి లింక్ చేయడంతో వైద్యపరీక్షలతో పాటు, ఫిజియో థెరపీ సేవలు కూడా వృద్ధులు పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావ్, పూసాల అశోక్ రావు, ఎమ్.డి. యాకూబ్, సత్యనారాయణ, ఎం.డి. ఇక్బాల్, నాయిని సంజీవ్ రావు, కోరుట్ల అధ్యక్షుడు సబ్బా శివానందం,కథలపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవారెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య, సూపరెండేంట్ చంద్రమోహన్, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డుల రిజర్వేషన్లను రోటేషన్ పద్ధతిలో చేపట్టాలి

**-ప్రజావాణిలో కలెక్టర్‌ను కోరిన డా.భోగ శ్రావణి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లను శాస్త్రీయంగా రోటేషన్ పద్ధతిలో ఏలాంటి రాజకీయాలకు తావు లేకుండా చేపట్టాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డా.భోగ శ్రావణి మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ లో 50 వార్డులను ఏర్పాటు చేయడంతో ప్రతి వార్డుకు ఒక సరిహద్దు అనేది ఏర్పాటు చేశారని, కానీ అదే వార్డులోని సరిహద్దు ఏర్పాటు చేసిన దానిలో ఉన్న ఇంటి నెంబర్ల ప్రకారం అదే వార్డు లో ఉండే విధంగా ఓటర్లను చేర్చాలని కోరారు. వార్డు సరిహద్దు ఏర్పాటు చేయగా ఆ వార్డులోని ఇంటి నెంబర్ల వారీగా మరో వార్డులోకి పోవడంతో ఆ ఓటర్లను మరో వార్డుకు మార్చడంజరుగుతుందని, వార్డు సరిహద్దు ఏర్పాటు చేసిన సమయంలో ఉన్న ఓటర్లను అదే వార్డులో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. వార్డు సరిహద్దులో ఉన్న ఓటర్లు మరో వార్డుకు కలిపినట్లయితే ఆ వార్డు అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందని, జగిత్యాల పట్టణంలోని ఏ వార్డులో అయిన సరిహద్దులు ఏర్పాటు చేస్తే వాటికి అనుగుణంగా ఓట్లను జతపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం చేస్తే చర్యలు తప్పవు

**-పలువురిని మోసం చేసిన నిందితుని అరెస్టు**
**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 12 :** విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం చేస్తే చర్యలు తప్పవని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గోపాల్పూర్కు చెందిన ఆరెల్లి రవీందర్ను జగిత్యాల పట్టణం లోని రాజీవ్ బైపాస్లో విజేత మ్యాన్ పవర్ ఏజెన్సీ నిర్వహిస్తున్న కాముని గంగాధర్ అనే వ్యక్తి విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశాడని తెలిపారు. కాముని గంగాధర్ ఇప్పటికే పలువురిని విదేశాల్లో ఉద్యోగాల వీసాలకు బదులు విజిట్ వీసాలపై విదేశాలకు పంపించి భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు తెలిపారు. విజేత మ్యాన్ పవర్ ఏజెన్సీ కార్యాలయంలో పోలీసులు తనిఖీలు




నిర్వహించగా 114 పాస్పోర్టులు, 4 మొబైల్ ఫోన్లు,ల్యాప్ టాప్, ఆఫీస్ రికార్డులను స్వాధీనం చేసుకున్నా మన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమ కార్యాకలాపాలకు పాల్పడే వారి పట్ల చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# దేశఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పిన మహనీయుడు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణంలోని 49వ వార్డులోగల స్వామి వివేకానంద విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉంభోగ శ్రావణి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ



భారతదేశంలో ప్రఖ్యాత సిద్ధిగాంచిన ఆధ్యాత్మిక నాయకులు మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్పజ్ఞాని స్వామి వివేకానంద అని అన్నారు.ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తను ఎన్నో విజయ రహస్యాలను అందరితో పంచుకున్నారని,ఆయన ఆలోచనలు ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వం ఖచ్చితంగా మారుతుంద న్నారు.వివేకానందుడు యువతను ప్రేరణ నిచ్చే సూక్తులు స్ఫూర్తివంతమైన సందేశాలు ఎన్నో ఉన్నాయని, ఈ విశ్వంలో ప్రతి ఒక్క దేశం ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానందుని ఎంతగానో గౌరవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలి

**చురకలు విలేకరి,మల్లాపూర్, జనవరి 12 :** రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని ముండల వ్యవసాయాధికారి లావణ్య సోమవారం సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని గుండంపల్లి, దామ్రాజ్ పల్లి మొగిలిపేట్, రాఘవ పేట్ గ్రామాల్లో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఆధార్ కార్డుతో 14 నెంబర్లతో విశిష్ట సంఖ్యయ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాల ఆధార్ కార్డుతో అనుసంధానం చేసిన ఫార్మర్ ఐడీ కేటాయించడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ లబ్ది పొందాలంటే తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్



అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీ, సంధ్య, వినీత, వైష్ణవి, ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్ రైతులు రమేష్, జంబుక భూమేష్, గుర్రపు చిన్న గంగారెడ్డి, ఎర్రంశెట్టి సతీష్, వంగ రాజారెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

**-బెజ్జంకి డిగంబర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** స్వామి వివేకానంద , 163 వ జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్టాచ్యూ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గారిని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేసింది



స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద గారు అని ఆయన తెలిపారు.స్వామి వివేకానంద గారి మాటలు నేటి యువతకు గొప్ప మార్గదర్శకంగా ఉంటాయని ఆయనను ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని, మంథని పట్టణంలో నేను ఈ విగ్రహం నెలకొల్పడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రగోతం రెడ్డి, సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్ ,మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గారు, కొమురవెల్లి విజయ్ కుమార్,మంథని అధ్యక్షులు రావుల సతీష్, మేడగొని రాజమౌళి గౌడ్ ,బత్తుల సత్యనారాయణ,తూర్పాటి రాము,శ్రీనివాస్,ఆర్ఎస్ఎస్ నాయకులు కనుకుంట్ల స్వామి పాల్గొన్నారు.

# యువతకు,యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద

**--బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 12 :** నూరు మంది యువకులను నాకు ఇవ్వండి,ఈ దేశముఖ చిత్రాన్ని మార్చి వేస్తానని నినదించిన యోధుడు స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. వీణవంక మండల బిజెపిఅధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం బేతిగల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బేతిగల్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువతకు స్ఫూర్తి ప్రదాత,దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సంధర్భంగా భారతీయులందరికీ,ముఖ్యంగా యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు."లేండి.. మేల్కొనండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి.." అన్న వివేకానంద మాటల స్ఫూర్తి వ్యాఖ్యలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్వామి వివేకానంద యువత కోసం వినిపించిన స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువత ఉదయంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయన్నారు. వివేకానందుని మాటలు యువతకు నిత్యం స్ఫూర్తినిచ్చే మంత్రం లాంటివన్నారు. భారత ప్రభుత్వం 1984 సంవత్సరంలో స్వామి వివేకానంద జయంతి, జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆ మహనీయుడుని స్మరించుకుంటూ , ఆయన జయంతిని దేశమంతా జరుపుకునే యువకుల పండుగ జాతీయ యువజన దినోత్సవం అన్నారు. ముఖ్యంగా యువత వివేకానందుని స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని, ఆశయాలు లక్ష్య సాధనలో యువత తీసుకునే ప్రతిజ్ఞే భారత్ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చొప్పరి సారమ్మ, ఉపసర్పంచ్ మహేష్,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ముత్యాల రవీందర్, కొండల్ రెడ్డి,బాలసాని సంపత్, రాజేశ్వరరావు ,నారాయణపురం మల్లేష్,రాజు,వెంకటేష్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలను

# పరిరక్షించుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం మూలసాలలో గ్రామ పంచాయితీ, సర్పంచ్ జూపాక శ్వేత ఆద్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లులు అలంకరించారు. మహిళలు వేసిన ముగ్గులు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి సర్పంచ్ శ్వేత, బీసీ నాయకురాలు సరోజ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేని అశోక్,వార్డు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# గోదా కళ్యాణానికి హాజరుకండి

**-జిఎంను ఆహ్వానించిన సర్పంచ్ దంపతులు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని అతి పురాతన 6 వందల సంవత్సరాల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాంలో జరుగు శ్రీ రుక్మిణీ సత్యభామా సమేతంగా వేణుగోపాలస్వామి కళ్యాణానికి హాజరుకావాలని ఆర్జి 3 జియం సుంకర మధుసూదన్ ను కల్వచర్ల సర్పంచ్ శారద కుమార స్వామ ఆహ్వానించారు. మండలంలో కలవచర్ల గ్రామంలో 14 న జరిగే శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణ కి ఆర్ జి 3 జిఎం సుంకర మధుసూదన్ కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేసిన తెలిపారు.అదేవిధంగా కల్వచర్ల అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ సహకారంతో కల్వచర్ల గ్రామంలో ఉన్న పలు సమస్యలు మరియు హైమాస్ లైట్ల ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, కోరడం జరిగింది,ఇట్టి విషయంపై ఆర్ జి -3 జియం సానుకూలంగా స్పందించడం జరిగిందని,మరియు సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం తప్పకుండా అందజేస్తానని,చెప్పడం జరిగింది. అదేవిధంగా కల్వచర్ల గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా వారికి జీయం అభినందనలు తెలపడం జరిగిందని తెలిపారు.



## రేణికుంటలో

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 12 :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రేణికుంట గ్రామ పంచాయతీలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలకు చాటిన మహోన్నత వ్యక్తిఅని దేశానికి వెన్నుముకలాంటి యువత, వివేకానంద స్వామిని ఆదర్శం తీసుకొని ముందుకు సాగాలని ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డు సభ్యులుతాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బోయిని శంకరయ్య, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ, కనపర్తి వెంకటవ్వ- చంద్రశేఖర్ భవాండ్ల ప్రవీణ్, బోయిని సతీష్,గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్, కారోబార్ శ్రీనివాస్, పాలకేంద్రం ఛైర్మన్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్,నాయకులు గొల్లపెల్లి మల్లేశం, మెరుగు మణిదీప్,వేములవాడ సాయి,ఇటుకల హరీష్, కర్ర సతీష్, తమ్మనవేని మహేష్, పడల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లు

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇవ్వాలి



**చురకలు ప్రతినిధి,వరంగల్,జనవరి 12 :** దేశాయిపేట లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం దేశాయిపేట లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను జర్నలిస్టులకు కేటాయిస్తున్నట్లు మంత్రి కొండా సురేఖ దంపతులు ప్రకటించడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ స్వాగతిస్తుందని తెలిపారు. కానీ ఈ కేటాయింపులో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ మంది జర్నలిస్టులు బీపీఎల్ పరిధిలో ఉన్నవారేననిచెప్పారు. వీరు కొన్నేళ్ళుగా జర్నలిజం వృత్తిపై ఆధారపడి జీవనంసాగిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. గత 10 ఏండ్లుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు గత బి.ఆర్.యస్. ప్రభుత్వం అర్హులైన చాలా మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు.ఈ క్రమంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చినప్పటినుంచి కొత్త అక్రిడేషన్ కార్డులను జారీ చేయలేదని, ఈ కారణాల వల్ల వృత్తిలో రానిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డులకు నోచుకోలేదని తెలిపారు. కావున ఈ అంశాన్ని పరిశీలించి లబ్దిదారుల ఎంపికలో సముచితమైన నిర్ణయం తీసుకొని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఈర్ల సురేందర్, జిల్లా నాయకుడుగుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం

**-ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు**
**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 12 :** ఓబన్న త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు అన్నారు.స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతి వేడుకలు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి లక్ష్మన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముందుగా వడ్డే ఓబన్న చిత్రపటానికి వడ్డెర సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి లక్ష్మన్ మాట్లాడుతూ చరిత్రలో వడ్డే ఓబన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.వీరి సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వంతొలి సారిగా అధికారికంగాజయంతి వేడుకలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య నారాయణపురం సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, సింగల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కిష్టారెడ్డి, వడ్డేర సంఘం జిల్లా ప్రతినిధి రమేష్ లు మాట్లాడుతూ ఆనాడు వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసిన పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. 1857 లో జరిగిన స్వాతంత్ర ఉద్యమానికి ముందు భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో వడ్డే ఓబన్న కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు. పేద రైతుల హక్కులను కాపాడడానికి, ముఖ్యంగా రైతులపైఅధికపన్నులు విధించడం పట్ల బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుడన్నారు. వడ్డే ఓబన్న ప్రజల కోసం రైతుల కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన త్యాగం,దేశభక్తి,ధైర్యం ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని ఆయన జాతికి చేసిన సేవలు మరువ రానివని అన్నారు.ఓబన్న విగ్రహా నిర్మాణానికి ప్రజాప్రతినిధులందరు సహాకరించాలని వచ్చే జయంతి విగ్రహాం ఏర్పాటు చేసుకొని నిర్వహించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, వడ్డేర సంఘం మండల కార్యదర్శి ఓర్సు రాజేందర్,రవి,సెస్ డైరెక్టర్ వర్ష కృష్ణహారి,సర్పంచ్ ఎలగందుల నర్సింహులు,ఉపసర్పంచ్ బందారపు బాల్ రెడ్డి,నాయకులు ఖానాపూర్ లక్ష్మన్ మాదిగ,బండారి బాల్ రెడ్డి,సందుపట్ల రాజిరెడ్డి, పందిళ్ల పర్శరాములు గౌడ్, గంట బుచ్చా గౌడ్,వార్డు సభ్యులు మాలోత్ సాయి కిరణ్,అంగూరి, శివరాత్రి ఎల్లయ్య శ్రీనివాస్, కనకయ్య సుధాకర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ మృతికి సంతాపం

**-వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్**





**చురకలు ప్రతినిధి,వరంగల్ జనవరి 12 :** వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వర్ధమాన నృత్య కళాకారిణి ఇనుగాల తనుశ్రీ(19) అనారోగ్యంతో హైదరా బాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం మృతిచెందారు. తనుశ్రీ భరత నాట్యం, కూచి పూడి, కథక్ నృత్య ప్రదర్శనలో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుతో పాటు పలు జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఇనుగాల సునీల్ కుమార్, కవిత దంపతుల పెద్ద కూతురు తనుశ్రీ కొంత కాలంగా బోన్ క్యాన్సర్ బాధపడుతున్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తనుశ్రీ భౌతిక కాయకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సునీల్ కుమార్ కుటుంబానికి సంతాపం తెలిపారు. వారికి మనో ధైర్యం కల్పించాలని దేవుని కోరారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ తెలిపారు.

## ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి చేద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం అని రామగిరి మండలం పన్నూరు గ్రామ సర్పంచ్ చిందాం మహేష్ పటేల్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులచే సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని విద్యుత్ సమస్య ,త్రాగునీటి సమస్య, గ్రామంలో సిసి రోడ్లు అంశంపై చర్చించారు. గ్రామంలోని సమస్యలు తరితగతిన పరిష్కారం చేద్దామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పన్నూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉన్నచో నేరుగా వచ్చి తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి మరియు కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 12 :** ధర్మపురి పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణంలో 1981 10వ తరగతి మిత్రబృందం ఆధ్వర్యంలో, కమలాపూర్ గ్రామంలో సర్పంచ్ కుమ్మరి తిరుపతి, ఆధ్వర్యంలో ధమ్మన్నపేట్ గ్రామంలో యువజన సంఘం అధ్యక్షుడు తోడేటి గంగాధర్ ఆధ్వర్యం లో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. 1981 బ్యాచ్ స్థాపించిన వివేకానంద విగ్రహానికి బ్యాచ్ కన్వీనర్ జక్కు రవి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జక్కు రవీందర్, మాడిశెట్టి శ్రీనివాస్, వొడ్నాల రాజన్న, రాపర్తి రాములు, పారిపెల్లి రాజమల్లయ్య, వడ్లూరి గంగరాజు, బొమ్మకంటి లక్ష్మీ నర్సయ్య, చుంచుకాల కిష్టయ్య, మామిడిపెల్లి గోపాల్, గునిశెట్టి కాశీనాథం, గట్ల మహేందర్, మామిడిపెల్లి శ్రీనివాస్, అక్కినపెల్లి బుచ్చిరాజం, గుండ సుధాకర్, గునిశెట్టి రత్నాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్ జి త్రీ నూతన జిఎంకు టీబీజీకేఎస్ స్వాగత సత్కారం

**-బొగ్గు ఉత్పత్తి కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం**
**-జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్**
**-జిఎం కార్యాలయంలో కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** అర్జీ త్రీ రీజియన్ కు నూతనంగా జనరల్ మేనేజర్ గా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అర్జీ త్రి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య నేతృత్వంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, ఓసి 1,ఓసి 2,అడ్ర్యాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ మరియు సిహెచ్ పి పిట్ కమిటీల సభ్యులు ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం సీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులంతా పూల బొకేలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిఎం మధుసూదన్ గారు మాట్లాడుతూ ఈ డివిజన్లో కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడమే కాకుండా అధిక ఉత్పత్తికి సైతం సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం అన్నారు .దీనికి బాధ్యతాయుతమైన కార్మిక సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పూర్తి సహకారం అందించాలని కోరారు. నాణ్యతతో కూడిన బొగ్గును వెలికితీయడంతోపాటు కార్మిక సంక్షేమానికి సైతం పెద్దపీట వేసే విధంగా తగు చర్యలు ఉంటాయన్నారు. కాలనీలలో మరియు క్వార్టర్లలో ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు ఉద్యోగుల సమస్యలను సైతం వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యూనియన్ నాయకులు స్వాగతం తెలుపుతూ సత్కరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**బాధ్యతతో మెలిగే సంఘం టీబీజీకేస్ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య**

ప్రస్తుత గుర్తింపు సంఘానికి ముందు పది సంవత్సరాలు గుర్తింపు సంఘంగా అనుభవం కలిగి కంపెనీ పురోభివృద్ధికి మరియు కార్మిక సంక్షేమానికి అనునిత్యం కృషిచేసిన సంఘంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇకముందు కూడా బాధ్యతతో పని చేస్తూ కార్మికుల సమస్యలను తెలియజేస్తామన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు కార్మికులపై ఒత్తిడి లేకుండా రక్షణతో కూడిన పని విధానాలను టీబీజీకేఎస్ స్వాగతిస్తుంది అని వివరించారు. గనులలో మరియు నివాస ప్రాంతాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బాధ్యతాయుతమైన సంఘంగా మీకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్, రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, ఓసి ఫిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, గిటుకు శ్రీనివాస్, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు చిప్ప సురేష్, భోగం పూర్ణాకర్, ఓసి అసిస్టెంట్ పెట్ సెక్రటరీలు వీరగోని సంతోష్ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు టి ప్రవీణ్, సుద్దాల తిరుపతి, కుమ్మరి కుంట వెంకటేశం, మోసం రమేష్, అంబటి చిరంజీవి, పూజారి కిరణ్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక రాజయ్య, పిట్టల సదయ్య, జగ్గాని యశ్వంత్, సందీప్ రెడ్డి, ఎం శ్రీనివాస్, గరిమిళ్ళ రవీందర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వామివివేకానంద జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 12 :** జగిత్యాల పట్టణంలో సోమవారం బిజెపి, ఏబివిపి, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అన్నమనేని అశోక్ రావు, ఏసిఎస్ రాజులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య, ఏబివిపి నాయకులు మురళి,బిజెపి నాయకులు సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,నాయకులు కొక్కు గంగాధర్,రాజన్న,అనిల్,ధర్మేందర్,పరందం,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పిఆర్ఓ ను కలిసిన ఉపసర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 12 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ఉప సర్పంచ్ గా గెలుపొందిన మోతే మధుసూదన్ రెడ్డి ఇవాళ తన మిత్రులతో కలిసి హైదరాబాద్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ బొల్గం శ్రీనివాసు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన మోతే మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా తన ఆత్మీయులు సీనియర్ జర్నలిస్టు నిమ్మ బాల్ రెడ్డి, గోగురి ఆంజనేయులు రెడ్డి, లదునూరి తిరుపతి, మూతే సుధాకర్ రెడ్డి తదితరులు కలిసి పి ఆర్ ఓ శ్రీనివాస్ ను సన్మానించారు.

## ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన వెలిచాల రాజేందర్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 12 :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం సాయంత్రం మంథనిలో ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించారు. మంత్రి ఆశీస్సులు అందుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు రాజేంద్ర రావుకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కరీంనగర్ నగర పాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి తీరాలని అందుకు అహర్నిశలు పాటుపడాలని రాజేందర్రావుకు సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి రాజేందర్ రావు కు సూచించారు. బిఆర్ఎస్ బిజెపి కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సలహా ఇచ్చారు.

# వినియోగదారులకు డిప్యూటి సీఎం సందేశ లేఖల పంపిణీ




**చురకలు ప్రతినిధి,జగిత్యాల, జనవరి 12 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయని ఇందులో భాగంగా గృహ జ్యోతి లబ్ధిదారులకు, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షల సందేశ లేఖలను అందజేస్తున్నట్లు జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వినియోగదారుడి పేరు, సర్వీస్ కనెక్షన్ నెంబర్ వ్యక్తిగతంగా అడ్రస్ చేసిన ఈ లేఖలను టిజిఎన్పీడీసీఎల్ అధికారులు స్వయంగా వినియోగదారుల గృహాలను సందర్శించి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 52,82,498 మంది గృహ జ్యోతి లబ్దిదారులు, 30,03,813 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు నేరుగా లేఖలను అందచేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు మరియు అధికారుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడం, భవిష్యత్తులో మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎస్ఈ వివరించారు. తమ పేరుతో నేరుగా ఉప ముఖ్యమంత్రి నుండి శుభాకాంక్షల లేఖ అందడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తమ పట్ల చూపిస్తున్న ఈ ప్రత్యేక చొరవ, ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

# యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి

**-క్రీడల పట్ల అవగాహన పెంచాలి**
**-రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది**
**-పెద్దపల్లి శాసనసభ్యులు . విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువతకు క్రీడల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడల పట్ల అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు అలాగే రాష్ట్ర స్థాయి వరకు రెండోవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టార్చ్ ర్యాలీ అనే నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల్లో యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్రం పేరును మరింత ముందుకు తీసుకెళ్లానే సంకల్పం గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు,జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, యువత,పలు క్రీడా సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అయిలాపూర్ గ్రామంలో నూతన క్రికెట్ మైదానం ప్రారంభం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా ప్రారంభం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 12 :** కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో నూతనంగా సిద్ధం చేసిన క్రికెట్ మైదానాన్ని సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు ాజజ క్రికెట్ క్లబ్ గత పదేళ్లుగా గ్రామంలో క్రికెట్ మైదానం ఏర్పాటుకుప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి నెరవేరలేదు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జువ్వాడి నర్సింగరావు హామీ ఇవ్వడంతో సర్పంచ్‌గా ద్యావనపల్లి రామకృష్ణ ఎన్నికై వెంటనే రెవెన్యూ అధికారు లతో చర్చించి గ్రామంలోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వేయర్ ద్వారా హద్దులు నిర్ణయింపజేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు దాతల సహకారంతో భూమిపై మొరం పోసి చదును చేసి మైదానాన్ని సిద్ధం చేశారు ఈ మైదానాన్ని స్వామి వివేకానంద జయంతి రోజున ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా తెలిపారు యువత క్రీడల్లో రాణించి జిల్లా రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆయనఆకాంక్షించారు అలాగే ఈ మైదానానికి స్వామి వివేకానంద స్టేడియం అని నామకరణం చేయాలని పిలుపు నిచ్చారు క్రికెట్ మైదానం ఏర్పాటుకు విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం నిర్వాహకులు కార్యక్రమానికి హాజరైన అతిథులను శాలువా లతో సన్మానించి జ్ఞాపికలను (మెమొంటోలు) అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి శేఖర్ రావు స్థానిక సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్లమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతము రాజము బ్లాక్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య వార్డు సభ్యులు సీనియర్ నాయకులు శశిందర్ రెడ్డి గంగాధర్ గౌడ్ కుర్మ తిరుపతి అజయ్ రెడ్డి పుల్లారెడ్డి హన్మక్క పద్మ రాకేష్ రెడ్డి మహేష్ అదీబ్ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిర్రం నాగరాజు యాదవ్‌ను సన్మానించిన జూబ్లీహిల్స్ ఎంఎల్యే నవీన్ యాదవ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 12 :** హబ్సిగూడలో యాదవ సంఘాం ఆత్మీయ సమ్మేళనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను సత్కరించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం సర్పంచ్లను అభినందించి యాదవులు ఉన్నత స్థాయి పాలకులుగా ఎదిగి ఆ దిశగా పనిచేయాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ గారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ అభివృద్ధిలో దృష్టి సారించి జిల్లాలో ఆదర్శవంత గ్రామంగా తీర్చి దిద్దాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పెద్దలు యాదవ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతకు 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అరైవ్ అలైవ్ ఏ క్యాంపెయన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఈ నెల 13 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతపై అవగాహనను ప్రతి తెలంగాణ పౌరుడి వరకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎస్పీ వివరించారు. సీనియర్ అధికారుల నుంచి చివరి స్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు,మరణాలను తగ్గించడం,డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం,గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు,యువత, ఎన్జీవోలు,కార్పొరేట్ సంస్థలు, మీడియా, ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ శాఖలు, న్యాయవ్యవస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.పది రోజుల కార్యక్రమంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, గ్రామీణ రోడ్ల భద్రత, డ్రంక్ డ్రైవింగ్పై జీరో టాలరెన్స్, వాహనదారుల్లో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి వినియోగంపై అవగాహన పెంపొందించడంతో పాటు, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. హైవేలపై ఆటోల ఓవర్లోడింగ్, యూనిఫాం నిబంధనలు, హైబీమ్ లైట్ల వినియోగం, ఎడమ వైపు నుంచి ఓవర్టేకింగ్ వంటి అంశాలపై కూడా ప్రజల్లో చైతన్యం కల్పిస్తానన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో సంబంధిత పోలీస్ అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామ ట్రాఫిక్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్‌కు

# స్థలం కేటాయిస్తా



**-డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ సభ్యులకు హామీ ఇచ్చిన మంత్రి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 12 :** మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం, నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్ది దుద్ది దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం మంథనిలో పర్యటిస్తున్న మంత్రిని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి మంథని ఆర్డీవోను పిలిచి మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం కేటాయించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతూకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు జబ్బర్ ఖాన్, సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్ తో పాటు సభ్యులు మహావాది సతీష్ కుమార్, చేరాల రవీందర్, మాటేటి కుమార్, రామడుగు సాయి శ్రీనివాస్, నాగలి రాజబాబు, మంథని లక్ష్మణ్, పిఎస్ అశోకన్, ఏగోలపు సంతోష్, అరిగిల్లి నారాయణ, నాంపల్లి శ్రీనివాస్, సదవలి, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, వాసు, వేణు, రాము, శంకర్, సందీప్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**-ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికీ రూపాయి ఇవ్వ వద్దు**

**-ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ మరో 3 నెలలో నూతన ఫించన్ మంజూరు పై నిర్ణయం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని), జనవరి12 :** పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున తమ హాయంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు చేశామని అన్నారు.నేడు మరో 317 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎల్ 2 లబ్ధిదారులుగా ఎంపికైన 298 దరఖాస్తులు, ఎల్ 3 దరఖాస్తులు పరిశీలించి మరో 300 మంది ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసినందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎల్ 1గా ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులకు 4 విడుతలలో 5 లక్షల రూపాయల ప్రభుత్వ సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇండ్లలో ఎటువంటి అవినీతి ఆస్కారం లేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చిన్న ఫిర్యాదు అందిన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డిఓ ను ఆదేశించారు. 317 లబ్ధిదారులు మరో 5 నెలలో ఇండ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతి వారం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారులు, స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు.మంథనిలో ఉన్న పేదలందరికీ విడుతల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ మరో రెండు మూడు నెలలు నూతన ఫించన్ మంజూరు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంథని పట్టణంలో 37 కోట్ల రూపాయలు ఖర్చు చేసి సిసి రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మంథని పట్టణంలో దాదాపు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పట్టణంలో పెండింగ్ సీసీ రోడ్డు డ్రైయిన్ల నిర్మాణ పనులకు 22 కోట్ల రూపాయలను నేడు మంజూరు చేశామని,త్వరలో ఈపనులు ప్రారంభం అవుతాయని అన్నారు.మంథని ఆర్టీసీ డిపో నుంచి పాత పేట్రోల్ బంక్ వరకు రోడ్డు విస్తరణ వరకు 15కోట్ల రూపాయలు,సెంట్రల్ లైటింగ్ కొరకు కోటి 20 లక్షల రూపాయలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు పనులకు 50 లక్షల రూపాయలు, బోక్కల వాగు ఇరువైపుల లైటింగ్ కొరకు 30 లక్షల రూపాయలు, శ్రీపాద కాలనీ నుంచి పోచమ్మ గుడి వరకు 22 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేసుకున్నామని తెలిపారు. మనం చేసే అభివృద్ధి సంక్షేమమే ఇతరులకు సమాధానంగా ఉండాలని, రాజకీయంలో వ్యక్తిగతంగా మాట్లాడటం పద్దతి కాదని మంత్రి హితవు పలికారు. పేద ప్రజలకు శాచురేషన్ పద్ధతిలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తూ జీరో బిల్ అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు .మంథని పట్టణంలోని ఆటో సోదరుల కోసం ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటు కు అవసరమైన భూమి గుర్తించే కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ అధికారి చేపట్టాలని త్వరలోనే ఆటోనగర్ ఏర్పాటుకు అనువైన భూమి ఎంపిక చేసి ఇంటి స్థలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పనిసరిగా నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. అంతకు ముందు మంత్రి శ్రీధర్ బాబు మంథని కుచిరాజుపల్లి లో 4.5 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఆర్ డబీ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులకు, 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్టాండ్, 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఈద్గా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.మంథని పట్టణం పరిధిలో 8 కోట్ల 5 లక్షల రూపాయల వ్యవధితో చేపట్టిన వివిధ వర్గాలకు చెందిన 28 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఎరుకల గూడెం రోడ్డు నుంచి సి.ఆర్.కే అపార్ట్మెంట్స్ నుంచి అయ్యప్ప టెంపుల్ రోడ్డు వరకు కోటి 89 లక్షల రూపాయలతో చేసిన రోడ్డు నిర్మాణ పనులను,పాత అబ్కారీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను మంత్రి ప్రారంభించారు. పెంచికల్ పేట్ నుంచి కమాన్ పూర్ రోడ్డు వరకు 14 కోట్లతో చేస్తున్న రోడ్డు విస్తరణ పనులకు, మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన గుడదం రాజా పూర్ బ్రిడ్జి నిర్మల పనులకు,10 లక్షల రూపాయలతో చేపట్టిన గంగాపురి బస్ స్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు



**-పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 12 :** జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన వడ్డేపల్లి రాంచందర్ ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ లు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో స్వామి వారిని దర్శించుకు న్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, సౌకర్యాలపై అధికారులతో చర్చించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భద్రత, నిర్వహణ పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు,మల్యాల ఎమ్మార్వో వసంత పాల్గొన్నారు.

